# పేద విద్యార్థులను ఉన్నత స్థాయికి చేర్చడమే లక్ష్యం




**విద్యార్థులకు బూట్లు అందజేస్తున్న బొమ్మిరెడ్డి సురేంద్రరెడ్డి**

గూడూరు, న్యూస్‌లైన్ : ప్రతిభగల పేద విద్యార్థులకు కార్పొరేట్ విద్యను అందించి వారిని ఉన్నత స్థాయికి చేర్చడమే డ్రీమ్ ఇండియా ఫౌండేషన్ ధ్యేయమని ఆ సంస్థ చైర్మన్ బొమ్మిరెడ్డి సురేంద్రరెడ్డి అన్నారు. గూడూరులోని పూలతోట గిరిజన కాలనీ ప్రాథమిక పాఠశాలలోని 120 మంది విద్యార్థులకు శుక్రవారం అమెరికాకు చెందిన టికో ప్రాజెక్ట్ సహకారంతో బూట్లు, సాక్సులను అందజేశారు. ఆయన మాట్లాడుతూ ఫౌండేషన్‌ను స్థాపించి మూడేళ్లు పూర్తయి నాల్గవ ఏట అడుగిడిందన్నారు. అప్పటి నుంచి గూడూరులోని 7 మున్సిపల్ ప్రాథమిక పాఠశాలల్లో తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్లను ఏర్పాటు చేశామని తెలిపారు. మున్సిపాలిటీలోని ప్రాథమిక పాఠశాలలో చదివే ప్రతిభగల 42 మంది విద్యార్థులను దత్తత తీసుకుని వివిధ కార్పొరేట్ స్కూళ్లలో చదివిస్తున్నామని చెప్పారు. రాబోయే రోజుల్లో డ్రీమ్ ఇండియా ఫౌండేషన్ ద్వారా మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ట్రస్టీలు మునిగిరీష్, దశరథరామిరెడ్డి, దయాకర్‌రెడ్డి, రోటరీ క్లబ్ కార్యదర్శి రాఘవరెడ్డి పాల్గొన్నారు.